ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

బోధన్ వారి పంప సాహితీ పీఠం ప్రాధాన్యతలు

జి.జయశీల

పరిశోధక విద్యార్థి,భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ,ఆంధ్ర ప్రదేశ్

Article Received: 05/09/2026

Article Accepted: 16/10/2026

Published Online: 17/10/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3.4.28

సంక్షిప్త పరిచయం :

ప్రపంచంలో అన్ని దేశాల కంటే ప్రత్యేకమైన ప్రాచినమైన ప్రసిద్ధమైన దేశం భారతదేశం అన్ని దేశాల కంటే భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగాల దేశం అలాంటి భారతదేశంలో దక్షిణ ప్రాంతంలోని తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాకు చారిత్రకంగా, సాంస్కృతికంగా విశిష్టమైన స్థానం ఉంది. ఈ జిల్లాలోని బోధన్ ప్రాంతం తన చారిత్రక వారసత్వంతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది. ఈ ప్రాంతంలో సాహిత్య వికాసానికి, కవులు, రచయితల ప్రతిభకు ప్రోత్సాహం అందించే సంస్థల పాత్ర ఎంతో ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో బోధన్ పంప సాహితీ పీఠం ప్రాధాన్యతను ప్రత్యేకంగా గుర్తించవచ్చు.

సాహిత్యం సమాజ జీవన విధానాన్ని, ప్రజల ఆలోచనలను, సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. అలాంటి సాహిత్యాన్ని పరిరక్షించడం, అభివృద్ధి చేయడం, నూతన రచయితలను ప్రోత్సహించడం సాహితీ సంస్థల ప్రధాన బాధ్యత. పంప సాహితీ పీఠం వంటి సంస్థలు సాహిత్యాభిమానులకు, కవులకు, రచయితలకు ఒక వేదికగా నిలుస్తాయి.

ఈ ప్రాంతంలోని సాహిత్య వాతావరణాన్ని మరింతగా అభివృద్ధి చేయడం స్థానిక కవులను రచయితలను ప్రోత్సహించడం యువ కవులలో సాహిత్య అభిరుచిని పెంపొందించడం వంటి లక్ష్యాలతో పంప సాహితి పీఠం ఆవిర్భవించారు బోధన్ ప్రాంతంలో వివిధ భాషలు మాట్లాడేవారు నివసిస్తుంటారు ఇతర భాషల ప్రభావం వలన తెలుగు భాష ప్రభావం తగ్గకుండా తెలుగు భాష ప్రాముఖ్యతను విశిష్టతను పెంచుతూ బోధన్ ప్రాంతంలోని వివిధ రంగాల సాహిత్యంలో సాహితి అభిమానులకు యువకులకు ప్రోత్సహిస్తూ బోధన్

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

ప్రాంతంలో తెలుగు భాషను తెలుగు సాహిత్యానికి పీఠం చేసిన సేవల ద్వారా పంప సాహితీ పీఠం ప్రాధాన్యతలు తెలియజేయడం జరిగింది.

కీలక పదాలు : పుణ్యక్షేత్రం, పంప సాహితి పీఠం , తెలుగు భాష ప్రభావం, సాహితి అభిమానులు, సంస్కృతి, సాంప్రదాయం

ప్రవేశిక :

బోధన్ ప్రాంతంలో ప్రాచిన కాలం నుంచే వివిధ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగింది బోధన్ ప్రాంతంలో క్రీస్తు శకం పదవ శతాబ్దంలోని అతి ప్రాచిన కవి పంపకవి జన్మించడం జరిగింది పంపకవి పేరు మీదనే పంప సాహితీ పీఠం ఆవిర్భవించడం జరిగింది బోధన్ ప్రాంతంలో వివిధ రకాల రంగాలలోని సాహిత్య అభిమానులు ఉన్నారు . బోధన్ ప్రాంతంలోని సాహిత్య ప్రతిభను వెలికితీయడం, స్థానిక కవులు, రచయితల రచనలను ప్రోత్సహించడం, యువతలో సాహిత్యాభిరుచిని వంటి అంశాలు ఈ పీఠం ప్రాధాన్యతను తెలియజేస్తాయి. సాహిత్య కార్యక్రమాలు, కవితా రచనలు, వ్యాస రచనలు, సాహిత్య సమావేశాల ద్వారా రచయితలకు తమ భావాలను వ్యక్తీకరించడానికి అవకాశాలు లభిస్తాయి.

బోధన్ ప్రాంతం భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన ప్రజలతో కూడిన ప్రాంతం. ఇలాంటి బహుళ సాంస్కృతిక వాతావరణంలో సాహితీ సంస్థలు వివిధ భాషా సంప్రదాయాల మధ్య సాహిత్య సంబంధాలను పెంపొందించడానికి దోహదపడతాయి. స్థానిక సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించడంలోనూ వీటి పాత్ర కీలకమైనది.

అదేవిధంగా, యువ కవులు, రచయితలను ప్రోత్సహించడం ద్వారా సృజనాత్మకతకు అవకాశం కల్పించవచ్చు. సాహిత్య ప్రచురణలు, కవితా సంకలనాలు, సాహిత్య చర్చలు వంటి కార్యక్రమాలు ప్రాంతీయ సాహిత్యాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి.

విషయం విశ్లేషణ :

సమాజంలో జరిగే అనేక విషయాలకు సంఘటనలకు సాహిత్యం భద్రపరుస్తుంది సాహిత్యం కాలం గడిచే కొద్ది నూతన మార్పుకు గురవుతుంది. పంపకవి అవతరించిన నేల మీదనే కవులు , సాహితి అభిమానులు

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

ఉన్నారు ప్రతికవిలోనూ ఎంతో సృజనాత్మకత దాగి ఉంది వారి ప్రతిభను బయటకు వెలిబుచ్చడానికి మరియు ఇక్కడి ప్రాంతంలో వివిధ రాష్ట్రాల నుంచి వలసకు వచ్చిన వారి భాష ప్రభావంలో తెలుగు భాష కనుమరుగై పోతుందేమో అని సందేహంలో తెలుగు భాష సాహిత్యాన్ని కొత్త రూపంలో తిరిగి పునర్మించాలని ఆశయంతో ఒక వేదిక ఏర్పాటు చేయాలని ఉద్దేశించి పంపకవి తన పాద స్పర్శతో బోధన్ నగరాన్ని పునీతం చేసి తన తుదిశ్వాసలో బోధన్ నగరానికి సాహిత్య ప్రశస్తనందించిన పంపకవి పేరుమీద ఆ మహనీయుని స్మృతి చిహ్నంగా ఇక్కడ పంప సాహితి పీఠం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కలిగింది ఆ ఆలోచనలోనే 2009 సంవత్సరంలో సాయినాధుని సన్నిధిలో పంపసాహితీ పీఠం ఆవిర్భవించారు. ఈ సాహితీ పీఠం ఆవిర్భావానికి ఈ ప్రాంత ప్రథమ పౌరుడు శ్రీ గౌసుద్దీన్, చైర్మన్ మున్సిపల్ కౌన్సిల్ గారు పురాని అజయ్ కుమార్ గారు ఈ పంప సాహితి పీఠానికి అధ్యక్షులుగా ఉన్నారు సాహిత్య అభిమానులు కాట్రగడ్డ భారతి , పబ్బమురళి , శ్రీ మోహన్ ప్రసాద్ , శ్రీహరిరామం గారు ప్రారంభించారు పంప సాహితి పీఠం కార్యక్రమం ద్వారా వెలుగులోకి వచ్చిన వివిధ కార్యక్రమాల సాహితి అభిమానులు మరియు వారు రచించిన పుస్తకాలను సమాజంలో వారు చేసిన సాహిత్య సేవలను పంపసాహితి పీఠం ద్వారా తెలియజేయడం జరుగుతుంది

సాహిత్యం సమాజ అభివృద్ధికి, సాంస్కృతిక వికాసానికి దోహదపడే ప్రధాన సాధనం. కవులు, రచయితలు తమ రచనల ద్వారా సమాజంలోని భావాలను, అనుభవాలను, సమస్యలను అక్షరీకరిస్తారు. అయితే నూతనంగా సాహిత్యరంగంలోకి ప్రవేశించే యువ కవులు, రచయితలకు తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, తమ రచనలను పరిచయం చేసుకునే వేదికలు అవసరం. ఈ నేపథ్యంలో యువ కవులు, రచయితలను ప్రోత్సహించడంలో బోధన్ పంప సాహితీ పీఠం పాత్రను పరిశీలించడం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది.
యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి సాహితీ సంస్థలు దోహదపడతాయి. కవిత్వం, కథ, వ్యాసం వంటి సాహిత్య ప్రక్రియల పట్ల ఆసక్తి ఉన్న యువతకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించవచ్చు. యువ రచయితలు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి సాహిత్య వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయి.

యువ కవులకు ప్రోత్సాహం:

కవిత్వం యువత భావవ్యక్తీకరణకు ముఖ్యమైన సాధనం. యువ కవులు తమ అనుభవాలను, సామాజిక పరిశీలనలను, జీవితంలోని విభిన్న కోణాలను కవితల రూపంలో వ్యక్తీకరిస్తారు. సాహితీ సంస్థలు నిర్వహించే కవిసమ్మేళనాలు, కవితా పఠనాలు, సాహిత్య సమావేశాలు యువ కవులకు తమ ప్రతిభను

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

ప్రదర్శించడానికి అవకాశాలను కల్పిస్తాయి. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువ కవులకు ఇతర కవుల రచనలను పరిచయం చేసుకునే అవకాశం కూడా లభిస్తుంది.

యువ రచయితల అభివృద్ధి:

రచయితలు తమ రచనల ద్వారా సమాజాన్ని పరిశీలించి, తమ అనుభవాలను సాహిత్యరూపంలో అందిస్తారు. యువ రచయితలను ప్రోత్సహించడం వల్ల కొత్త ఆలోచనలు, కొత్త రచనా పద్ధతులు సాహిత్యంలోకి ప్రవేశిస్తాయి. కథలు, వ్యాసాలు, పరిశోధనాత్మక రచనలు వంటి వివిధ ప్రక్రియల్లో యువతను ప్రోత్సహించడం ప్రాంతీయ సాహిత్య వికాసానికి దోహదపడుతుంది.

ప్రాంతీయ సాహిత్యానికి ప్రోత్సాహం:

బోధన్ ప్రాంతానికి చెందిన యువ కవులు, రచయితల రచనలను గుర్తించడం, వారి సాహిత్య కృషిని వెలుగులోకి తీసుకురావడం ప్రాంతీయ సాహిత్య చరిత్ర నిర్మాణంలో ముఖ్యమైన అంశం. స్థానిక జీవన విధానాలు, భాషా విశేషాలు, సంస్కృతీ సంప్రదాయాలు, ప్రజల అనుభవాలు యువ రచయితల రచనల్లో ప్రతిబింబించే అవకాశం ఉంటుంది. ఇలాంటి రచనలకు ప్రోత్సాహం లభించడం ద్వారా బోధన్ ప్రాంతీయ సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.

సాహిత్య వారసత్వ పరిరక్షణ:

యువతకు గత సాహిత్య సంప్రదాయాలను పరిచయం చేయడం, ప్రస్తుత సాహిత్య ధోరణులను అవగాహన చేయించడం ద్వారా సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించవచ్చు. సీనియర్ కవులు, రచయితల అనుభవాలు యువ రచయితలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ విధమైన సాహిత్య సంబంధాలు రచయితల మధ్య పరస్పర అవగాహనను పెంపొందిస్తాయి.

తెలుగు భాష పరిరక్షణ

బోధన్ ప్రాంతంలో వివిధ ప్రాంతాలనుంచి బ్రతుకుతెరువు కోసం వివిధ ప్రాంతాల నుంచి వివిధ మతాలవారు వివిధ కులాల వారు వలసకు వచ్చి వచ్చి నివసిస్తుంటారు ఇక్కడ హిందువులు ముస్లింలు క్రైస్తవులు పార్శీలు సిగ్గులు మతాలవారే కాకుండా తమిళనాడు కర్ణాటక రాజస్థాన్ పంజాబ్ కేరళ గుజరాత్ మహారాష్ట్ర ఒరిస్సా తదితర ప్రాంతాల వారు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు కాబట్టి ఇక్కడ మిశ్రమ భాషలు కనిపిస్తాయి.

బోధన్ ప్రాంతంలో ఉండే ప్రజలు తెలుగు ఉర్దూ మరాఠీ కన్నడ తమిళం మలయాళం ఇంగ్లీష్ హిందీ గుజరాతి పంజాబీ లంబాడి భాషలు మాట్లాడే ప్రజలు నివసిస్తుంటారు అందువలన వివిధ భాషల ప్రభావం

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

మన తెలుగు భాష మీద పడటం వలన తెలుగు భాష కనుగ కనుమరుగై పోవడం కనిపిస్తుంది కాబట్టి బాబాయ్ పంప సాహితి పీఠం ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా తెలుగు భాష కనుమరుగై పోకుండా తెలుగు భాషను కాపాడటం జరుగుతుంది

పంప సాహితి పీఠం లక్ష్యాలు

1.బోధన్ ప్రాంత చారిత్రక సాంస్కృతిక సాహిత్యాన్ని పరిచయం చేయడం

2.బోధన్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం సాహిత్య అభిమానులను యువకులను ప్రోత్సహించడం ఈ ప్రాంతంలో వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఉండటం వలన వివిధ భాషల ప్రభావం తెలుగు భాష పై పడటం వలన తెలుగు భాష కనుమరుగై పోకుండా తెలుగు భాష ప్రత్యేకతను సాహిత్య పీఠం ద్వారా కళాశాలలో పాఠశాలల్లో దేవాలయాల్లో తెలియజేయడం

3.పంప సాహితి పీఠంలో అనుబంధం కలిగిన కవులు, రచయితల సాహిత్య కృషిని పరిచయం చేసి విశ్లేషించడం.

4.పీఠం ద్వారా వెలువడిన గ్రంథాలు, సంచికలు, ఇతర ప్రచురణలను పరిశీలించడం.

5.పీఠం ప్రోత్సహించిన వివిధ సాహిత్య ప్రక్రియలను గుర్తించి, వాటి స్వరూపాన్ని పరిశీలించడం.

6.బోధన్ ప్రాంత సాహిత్య చైతన్యం మరియు సాహిత్య వికాసంలో పంప సాహితి పీఠం పోషించిన పాత్రను విశ్లేషించడం.

7.యువతలో సాహిత్యాభిరుచి పెంపొందించడంలో పీఠం నిర్వహించిన కార్యక్రమాల పాత్రను పరిశీలించడం.

పంప సాహితి పీఠం ఉపయోగాలు :

1.బోధన్ ప్రాంత సాహిత్య చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని క్రమబద్ధంగా నమోదు చేయడానికి ఈ పరిశోధన ఉపకరిస్తుంది.

2. పంప సాహితి పీఠం యొక్క ఆవిర్భావం, అభివృద్ధి, సాహిత్య కార్యకలాపాలు, సేవలను భవిష్యత్ తరాలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం కలుగుతుంది.

3. పీఠంలో అనుబంధం కలిగిన కవులు, రచయితల సాహిత్య కృషి వెలుగులోకి వస్తుంది.

4. పీఠం ద్వారా వెలువడిన గ్రంథాలు, సంచికలు మరియు ఇతర సాహిత్య ప్రచురణల ప్రాధాన్యాన్ని గుర్తించడానికి వీలవుతుంది.

5. బోధన్ ప్రాంత సాహిత్య వికాసంలో సాహిత్య సంస్థల పాత్రను అర్థం చేసుకోవడానికి ఈ పరిశోధన ఉపయోగపడుతుంది.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

6. స్థానిక కవులు, రచయితల సాహిత్య కృషికి తగిన గుర్తింపు లభించడానికి ఈ పరిశోధన దోహదపడుతుంది.

7. బోధన్ ప్రాంత యువతలో సాహిత్యాభిరుచి, సాహిత్య చైతన్యం పెంపొందించడంలో పీఠం పాత్రను గుర్తించడానికి అవకాశం కలుగుతుంది.

8. భవిష్యత్తులో బోధన్ ప్రాంతీయ సాహిత్యం, సాహిత్య సంస్థలు, స్థానిక కవులు–రచయితలపై పరిశోధన చేసేవారికి ఈ పరిశోధన ఒక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుంది.

9.బోధన్ ప్రాంత సాహిత్య వారసత్వాన్ని భద్రపరచడానికి, భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ పరిశోధన దోహదం చేస్తుంది.

10. బోధన్ పంప సాహితీ పీఠం యొక్క సారస్వత సేవలను సమగ్రంగా వెలుగులోకి తీసుకురావడం ఈ పరిశోధన యొక్క ప్రధాన ప్రయోజనం.

ముగింపు :

బోధన్ పంప సాహితీ పీఠం ప్రాధాన్యతను కేవలం ఒక సాహితీ సంస్థ కార్యకలాపాలకే పరిమితం చేయలేం. ప్రాంతీయ సాహిత్య ప్రతిభను గుర్తించడం, రచయితలను ప్రోత్సహించడం, సాహిత్య వారసత్వాన్ని పరిరక్షించడం, యువతలో సాహిత్య చైతన్యాన్ని పెంపొందించడం మరియు ఇతర భాషల ప్రభావం వలన కనుమరుగైపోతున్న తెలుగు భాషను కాపాడటం వంటి అంశాల ఆధారంగా ఈ పీఠం పాత్రను అధ్యయనం చేయవచ్చు. ఈ పీఠం చేపట్టిన కార్యక్రమాలు, ప్రచురణలు, సాహిత్య సేవలను ఆధారంగా చేసుకొని పంప సాహితీ పీఠం సాహిత్య ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది.

ఆధార గ్రంథాలు

సిద్ధా సాయి రెడ్డి – తరతరాల బోధన్ చరిత్ర [2022]
అంతర్జాలం
వార్తాపత్రికలు

ISSN:3048-5908

Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)